GHMC
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 12 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# దొడ్డు బియ్యం వేలం

- సన్న బియ్యం పంపిణీతో గోదాముల్లో మిగిలిన దొడ్డు బియ్యం
- నాలుగు నెలలుగా గోదాములు, రేషన్ డీలర్ల వద్దే 12వేల మెట్రిక్ టన్నులు..
- క్షేత్రస్థాయి నుంచి సమాచారం సేకరిస్తున్న అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. అయితే అంతకుముందు పంపిణీకి సిద్ధంగా ఉంచిన, రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యాన్ని వేలం వేయాలని నిర్ణయించింది.

యాదాద్రి: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. అయితే అంతకుముందు పంపిణీకి సిద్ధంగా ఉంచిన, రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యాన్ని వేలం వేయాలని నిర్ణయించింది. దీంతో బియ్యం నిల్వలపై సమాచారాన్ని సేకరిస్తోంది. అంతేగాక జిల్లాలోని నిల్వలను ఎక్కడికి చేరుస్తారనే విషయంపై వారం రోజుల్లో స్పష్టత రానుంది. దొడ్డు బియ్యం గోదాములు, రేషన్‌దుకాణాలకు చేరి నాలుగు నెలలు అవుతోంది. ఎక్కువ సమయం అలా గే ఉంచితే బియ్యానికి పురుగుపట్టే అవకాశం ఉంది. దీంతో ఆలస్యం చేస్తే బియ్యం దేనికీ ఉపయోగపడవని, వాటిని వేలం వేయాలని ప్రభు త్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రభుత్వ ఇండెంట్ ప్రకారం నిల్వలు ఉన్నాయా? లేదా? అని సరిచూస్తోంది. వేలం వేసేముందు బియ్యం అందుబాటులో లేనిపక్షంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ముందస్తు జాగ్రత్త చర్యల్లో నిమగ్నమైంది.

మిగతా 9లో

# మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే- ప్రజలతో నేరుగా ముఖాముఖి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరును ఫస్ట్ ప్లేస్ లో నిలుపుతాం బీర్ల
- మొదటి విడత ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- బ్రహ్మరథం పట్టిన మండల కేంద్రం ప్రజలు
- నిర్మాణంలో ఉన్న ప్రతి ఇందిరమ్మ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే బీర్ల
- ఎమ్మెల్యేకు రాఖీ కట్టి - నువ్వు మా పెద్దన్న అంటూ మహిళల ఆత్మీయ పలకరింపు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజలతో మార్నింగ్ వాక్ నిర్వహించారు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం గుండాల మండలంలో పలు వార్డులలో ప్రజలతో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

4లో

# డిపివో “చీకోటి మదన్ మోహన్ పై” చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన బుగ్గారం వాసులు
- అవినీతికి పాల్పడి క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని ఆరోపణ...?
- లోకాయుక్త తీర్పు, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలను భే ఖాతర్ చేశారని ఆవేదన
- చట్టాలను ఉల్లంఘిస్తున్న జిల్లా పంచాయతీ అధికారులు
- విధులను, బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్న డిపివో మదన్ మోహన్...??

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** చట్టాలను ఉల్లంఘిస్తూ, లోకాయుక్త న్యాయస్థానం తీర్పును, జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాల ఉత్తర్వులను కూడా భే ఖాతర్ చేస్తూ, అత్యంత విలువైన తన విధులను, బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి “చీకోటి మదన్

7లో

# కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**వంట విషయంలో సిబ్బందిపై ఆగ్రహం**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు కస్తూరిబా బాలికల పాఠశాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రుచి చూసి ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన కూడా నాణ్యత పెరగలేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమన్నారు. విద్యార్థుల సంఖ్యకు వండిన ఆహారానికి కుదరని పొంతన అని అసహనం వ్యక్తం చేశారు. వండిన ఆహారం ఇంతమంది విద్యార్థులకు ఎలా సరిపోతుందంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డార్మెటరీ హాల్స్ తరగతి గదులు వంటగది, పాఠశాలను, చుట్టూ పరిసరాలను పరిశీలన చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థినులు తీసుకొచ్చారు. వేడి నీటి సదుపాయం, పడుకోవడానికి బెడ్స్ పరుపులు, బ్లాంకెట్స్ ,



ఆట స్థలం బాత్రూమ్స్, టాయిలెట్స్ కల్పించాలని విద్యార్థినులు కోరారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థినులు కోరిన అంశాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి....

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు.....

**దేవరకొండ టౌన్ ఆగస్టు 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిది:** ఈనెల ఆగస్టు 12 నుంచి 31వ తేది వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ లోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశానికి. హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ... దేశంలో స్వాతంత్రం రాక ముందు దేశ స్వాతంత్రమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ చరిత్రలో నిలిచిందని, దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల ఆగస్టు 12 తేది నుంచి 30వ తేది వరకు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్షికోత్సవాలను విద్యార్థులు, అభ్యుదయవాదులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనమల సాయి, డివిజన్ సమితి సభ్యులు దాసరి శివ, కె భాను, ఎస్ వినయ్, పి మధు,ఎం అరవిండ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.







## శంకర్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు అయ్యప్ప రెడ్డి గూడా రెడ్డి గూడ లో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. రక్షబందన్ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు సధా లక్ష్మి, ఉపాధ్యాయులు సునీత, కాలనీ వాసులు మహేష్ పాల్గొన్నారు.

## సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ మరియు 26వ డివిజన్ లోని వినాయక హిల్స్ ఫేస్ 2లో ఉన్న సమస్యలను ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కోఆర్డినేటర్ పల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడతామంటూ కాలనీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక హిల్స్ ఫేస్2 కాలనీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, జెనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, శర్మ, భారత్, మురళీధర్ రావు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సుధాకర్ గుప్త, మల్లారెడ్డి వెంకట్ రెడ్డి, మధుర నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## పులిపల్పులలో బీమా దరఖాస్తులు స్వీకరణ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అర్హత కలిగిన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ మాధగోని నరసింహ అన్నారు.. దరఖాస్తు చేసుకోవడానికి రైతు పట్టాదారు పాసుపుస్తకం, రైతు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ,రైతు బీమా ఫామ్ నింపి సంతకం చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు. భీమా చివరి గడువు 13 ,8, 2025 వరకు ఉందన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు..!

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు జైలు..!**

**ఒకరికి ఐదు రోజుల జైలు, మరొక ఇద్దరికి రెండు రోజుల జైలు....!**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వాహనదారులకు జైలు శిక్ష విధించిన ధర్మపురి గౌరవ మేజిస్ట్రేట్ యేగి జానకి. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం నిన్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచడం జరిగింది. ధర్మపురి మేజిస్ట్రేట్ యేగి జానకి :హాజీపూర్ మండలానికి చెందిన కరుకూరి శ్రావణ్ కుమార్ కు ఐదు రోజుల జైలు శిక్ష ధర్మపురి మండలం గాదెపల్లి గ్రామానికి చెందిన వెలుగు ప్రేమసాగర్ కు రెండు రోజుల జైలు శిక్ష ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన సాయిని తిరుపతి కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్సై , ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది.



క్రైమ్ మిర్రర్

మంగళవారం 12 -8-2025

# ఖబర్దార్ చలమల కృష్ణారెడ్డి

- ఒళ్ళు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై వచ్చిరాని స్టేట్మెంట్లు ఇస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, స్థాయి తెలుసుకుని మాట్లాడితే మంచిదని చలమల కృష్ణారెడ్డి ని హెచ్చరించారు. నారాయణపూర్ మండల కాంగ్రెస్ నాయకులు... ఖబర్దార్ చలమల కృష్ణారెడ్డి అంటూ నినాదాలు చేశారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డి గురించి ఇంకోసారి నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు... తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకుంటూ కోట్ల రూపాయల సొంత నిధులతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థాయి ఎక్కడ..నీ స్థాయి ఎక్కడా అని ప్రశ్నించారు.. నీ సొంత గ్రామం మల్లారెడ్డి గూడెం లోనే నీ గురించి చెబుతారని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత టిడిపి బ్యాచ్ తో కలిసి కాంట్రాక్టర్లు చేస్తున్నావ్ మాకు అంతా తెలుసు... నీ మొహం మునుగోడు ఉప ఎన్నిక తర్వాత మాత్రమే చూసామని.. ఇంతలా నోరు పారేసుకుంటున్న నువ్వు భువనగిరి లోక్ సభ ఎన్నికలప్పుడు ఎక్కడ పడుకున్నావని గుర్తు చేశారు... ఏదో పారాషూట్ నాయకుడి లా వచ్చి వెళ్లే నువ్వు రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.. ఇంకోసారి ఇది రిపీట్ అయితే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు




కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, దోనూరి జైపాల్ రెడ్డి రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి,కరెంటోత్ బిక్షపతి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కత్తుల లక్ష్మయ్య, జింకల మారయ్య, వీరమల్ల స్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, గుత్త శేఖర్ రెడ్డి, ఎనుముల శేఖర్ రెడ్డి, చిలుక రాజు రాజు, ఎండి సయీమ్ షరీఫ్, కురుమిద్దె గోపాల్, రత్తిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ షబ్బీర్, ఎర్ర వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, చెరుకుపల్లి భాస్కర్, గునిగంటి రాజు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, రాజగోపాల్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్నికల సంఘం




- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**భువనగిరి, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్త అన్న విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సమస్థగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఘరానా మోసాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో " నిరసన" కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని అన్నారు. బీహార్లో భారత ఎన్నికల సంఘం చేసిన పని దేనికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్లో పేర్లు చోటు పొందాయనిన్నారు. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ఇప్పుడేమో ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎట్లా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని ఆరన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి భారత ఎన్నికల సంఘాన్ని ఒక పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావడానికి ప్రజలను మోసగిస్తూ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల కాలంలో జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఈ తంతే కొనసాగిందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. బీహార్ లో జరిగిన ఓటర్ల అవకతవకలపై విచారణ చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, వనం రాజు, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులు అబ్దులాపురం వెంకటేష్, వల్దాస్ అంజయ్య, నాయకులు లావుడియ రాజు,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, మైసోల్ల నరేందర్, సతీష్, మహేష్,నేహాల్ తదితరులు పాల్గొన్నారు.



# తాండ్ర, పోతేపల్లి దగ్గర కోళ్ల ఫారం నిర్మాణ పనులు నిలిపివేయాలని...

- ఆయా గ్రామస్తులు ఆందోళన

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాండ్ర, పోతేపల్లి గ్రామాలకు దగ్గర 60 ఎకరాల్లో నిర్మిస్తున్న కోళ్ల ఫారం పనులను వెంటనే నిలిపివేయాలని తాండ్ర, పోతేపల్లి గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. వ్యవసాయ పంట పొలాల మధ్య కోళ్ల ఫారం నిర్మిస్తే తాండ్ర, పోతేపల్లి, లింగారెడ్డి పల్లి పరిసర గ్రామాల ప్రజలు నిత్యం దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాండ్ర గ్రామ సమీపంలో ఉన్న మేరోని గడ్డ సమీపంలో ఉన్న 60 ఎకరాల భూమి తాండ్ర, పోతేపల్లి లింగారెడ్డిపల్లి, అనుసంధానంగా ఉంటుంది అందులో తుక్కుగూడ లక్ష్మారెడ్డి అనే వ్యక్తి కోళ్ల ఫారం నిర్మాణం చేపడుతున్నాడు. 60 ఎకరాల్లో కోళ్ల ఫారం ఏర్పాటు చేయడానికి తాండ్ర గ్రామపంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని పనులు ప్రారంభించాడు. తాండ్ర, లింగారెడ్డిపల్లి, పోతేపల్లి, పరిసర ప్రాంతాలు కోళ్ల వాసనతో వాతావరణం కాలుష్యం కారణంగా ప్రజలకు రోగాల బారినపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ కోళ్ల ఫారం నిర్మాణం చేపట్టవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎట్టి ఆంజనేయులు, బోల్లే ఈశ్వరయ్య, వావిళ్ళ సంజీవ, కాయితి సాయిరెడ్డి, అలీ, వావిళ్ళ వెంకటమ్మ, రాజశేఖర్, రంగయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి: డిసి జకియా సుల్తానా

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా పేర్కొన్నారు. హైదరాబాదులో కురుస్తున్న భారి వర్షాల కారణంగా వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో జ్వరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. వీధులు, పార్కులు, పబ్లిక్ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకూడదని ప్రజలకు తెలిపారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ఆయిల్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు తీసుకోవాలని సిబంధిని ఆదేశించారు.ప్రజలు తమ ఇంటి వద్ద చెత్త వేయకుండా శు భ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ మంజుల, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## నులి పురుగులను నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి :కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్




**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నులి పురుగుల వలన పిల్లలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడతారని వైద్య సిబ్బంది తగిన చర్యలు తీసుకొని నులి పురుగుల నుండి పిల్లల్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు1 నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ సోమవారం ఆల్బెం డజోల్ మాత్రలను పంపిణీ కార్యక్రమాన్ని మధుసూదన నగర్ లో గల విజయ మేరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత, కడుపునొప్పి, ఆకలి లేక పోవడం, బలహీనత, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ మేరీ పాఠశాల కరస్పాండెంట్ భీష్మారెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

- శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**చొప్పదండి, ఆగస్టు 11(క్రైమ్ మిర్రర్):** చొప్పదండి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న 1 మెగా వాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా మంజూరు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చొప్పదండి సహకార సంఘం అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకుందని, సోలార్ పవర్ ప్లాంట్లతో సహకార సంఘాలు ఆర్థికంగా పటిష్టం కావడంతో పాటు రానున్న రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్లు, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు, తహసీల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే- ప్రజలతో నేరుగా ముఖాముఖి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరును ఫస్ట్ ప్లేస్ లో నిలుపుతాం బీర్ల
- మొదటి విడత ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- బ్రహ్మరథం పట్టిన మండల కేంద్రం ప్రజలు
- నిర్మాణంలో ఉన్న ప్రతి ఇందిరమ్మ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే బీర్ల
- ఎమ్మెల్యేకు రాఖీ కట్టి - నువ్వు మా పెద్దన్న అంటూ మహిళల ఆత్మీయ పలకరింపు





ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు పనులు పురోగతి ఏ విధంగా ఉందో లబ్ధిదారులతో మాట్లాడారు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదు మొదటి విడత ఉన్న నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు బిల్లులు పెండింగ్ లేకుండా అప్డేట్ చేయాలని ఆదేశించారు మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ నిర్మాణం లబ్ధిదారు ఉత్సాహంతో నిర్మించుకుంటున్నారని మరో రెండు నెలల్లో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయిస్తానని అన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పలువురికి సిమెంటు బస్తాలు ఇస్తానని హామీ ఇచ్చారు గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంతో ఇందిరమ్మ పథకాన్ని తెచ్చిందన్నారు ఇల్లు కట్టుకుంటున్న పేదల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందని ఆనందాన్ని చూస్తుంటే తనకు ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు అనంతరం వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా వాళ్ళ సమస్యలను వినతి పత్రం రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు విద్యార్థినిలు మహిళా టీచర్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, ధ్యాప కృష్ణారెడ్డి, సిసి బ్యాంక్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి,డాక్టర్ పోడిశెట్టి వెంకన్న గౌడ్ , కొడపర్తి భాస్కర్, సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఎలికట్టె ప్రశాంత్ గౌడ్, పండుగ ఉపేందర్, కొలిపాక శీను, నల్ల శీను, దేవనబోయిన ఐలయ్య, ఎండి షర్ఫుద్దీన్, చిందం ప్రకాష్ ,తాసిల్దారు హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్ రావు, ఎంపీఓ ఎంఎస్ సలీం, ఎంఈఓ అగ్గి రాములు తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగుల నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సుజీలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిరీరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చింతల గణేష్ గౌడ్ ఎన్నిక



సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ (రి. నెం. 712/08) సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చింతల గణేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉత్సవ కమిటీ గౌరవ సభ్యులుగా సుర్వి శ్రీశైలం,పల్లె సురేష్, వీరమళ్ళ అరుణ్, ఆవుల రాజు, పల్లె ఆనంద్ గౌడ్, మాదగోని లక్ష్మణ్, వీరమళ్ళ మణికంఠ, పందుల లింగస్వామి, గవ్వల సన్నీ లను ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్ గౌడ్, గౌరవ సభ్యులు దూసరి శ్రీశైలం,వీరమళ్ళ వెంకటేష్ గౌడ్ ,బొమ్మని రఘు,సుర్వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనబడుట లేదు...

**ఆచూకీ తెలిస్తే కింది నెంబర్లకు ఫోన్ చేయండి...**
**దేవరకొండ సి ఐ వెంకట్ రెడ్డి...**
**పేరు :- వల్లపు శ్రీనయ్య s/o వీరయ్య**
**వయసు:-60.. కులం యాదవ్**

దేవరకొండ టౌన్ ఆగస్టు 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన వల్లపు శ్రీనయ్య తండ్రి వీరయ్య కనపడుటలేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి వివరాలు తెలియజేశారు. తేదీ 05-08-2025 నాడు వారి ఇంటి నుండి ఉదయం 10 గంటల సమయంలో బయటకు వెళ్ళి తిరిగి రాలేదు **గుర్తులు:-** నల్ల షర్ట్ వైలెట్ లుంగీ ధరించి ఉన్నారు. అడ్రస్: హనుమాన్ నగర్ దేవరకొండ...కావున పైన తెలిపిన గుర్తులతో పైన ఫోటో లో కనిపించిన విధంగా ఏ వ్యక్తి అయినా ఉన్న యెడల దేవరకొండ పోలీస్ స్టేషన్ లో కింద ఇచ్చిన వివరాలకు ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరని తెలిపారు.. ఎస్. ఎచ్. ఓ. దేవరకొండ 8712670154. ఫోన్

**కనబడుటలేదు**



**పేరు : వల్లపు శ్రీనయ్య**
**వయస్సు : 60 సం॥**
**రంగు : చామన చాయ**
**దేవరకొండ టౌన్, హనుమాన్‌నగర్**
**సెల్ : 9951093862, 8008651063**

# ఎన్ఆర్ఐ దాతృత్వం.. నిరుపేద కుటుంబానికి సాయం

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.90వేలు అందజేత
- ఎన్ఆర్ఐ మహేశ్ చొరవపై మిత్రులుఅభినందన



రామడుగు, ఆగస్టు 11(క్రైమ్ మిర్రర్) : కరీంనగర్ జిల్లా రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బాలసాని మహేశ్ దాతృత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన సిరిపురం అనంతలక్ష్మి, ఆమె కుమారుడు రాజమల్లు నిరుపేదలు. పాత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఆ ఇల్లు కూడా శిథిలావస్థకు చేరింది. ఇటీవల ప్రభుత్వం ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. కానీ కూలి పని చేసుకుని జీవనం సాగించే వారి వద్ద.. నిర్మాణ పనులు మొదలు పెట్టేందుకు కూడా డబ్బులు లేవు. దీంతో గ్రామానికి చెందిన బాలసాని మహేశ్ దాతృత్వం చాటుకున్నారు. న్యూజిలాండ్‌లో ఉండే మహేశ్.. అనంతలక్ష్మి, రాజమల్లుకు.. ఊరిలోని తన నివాసంలో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా తనతో పాటు పదో తరగతి చదువుకున్న 2002-2003 బ్యాచ్‌మేట్స్ నుంచి రూ.15వేలు సేకరించి.. తక్షణ అవసరాల కోసం మిత్రుల ద్వారా అనంతలక్ష్మి కుటుంబానికి అందజేశారు. ఆ తర్వాత తన ఎన్ఆర్ఐ మిత్రులు ద్వారా రూ.90వేలు సేకరించి, అనంతలక్ష్మి కుటుంబానికి పంపించారు. అలాగే "మీకోసం మేమున్నాం" అనే మహేశ్ వాట్సాప్ గ్రూప్ మిత్రులు కూడా మహేశ్ దాతృత్వంలో భాగస్వాములు అయ్యారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి... అనంతలక్ష్మి కుటుంబానికి మరింత సాయం అందిస్తే... ఓ పేద కుటుంబానికి ఆసరాగా నిలిచి... ఓ నీడ కల్పించినట్టు అవుతుందని... ఈ సందర్భంగా మహేశ్ తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇంట్లో బిక్కుబిక్కుమంటూ దీనస్థితిలో జీవనం సాగిస్తూ.. మంజూరైన ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు కూడా డబ్బులు లేకపోవంతో.. దిక్కుతోచని అనంతలక్ష్మి కుటుంబానికి ఆసరాగా నిలిచిన మహేశ్‌కు మిత్రులు అభినందనలు తెలిపారు. ఆపన్నహస్తం అందించిన మహేశ్, అతడి స్నేహితులకు అనంతలక్ష్మి, రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు. సాయంగా అందిన డబ్బులతో ఇల్లు నిర్మాణం చేపడుతామని చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- లబ్ధిదారులకు రూ.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (క్రైమ్ మిర్రర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప, ఎంఎ వాజీద్, గోగ్గుల పార్వతి, కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రూ.2 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్ధిదారుని చిరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పాత్రికేయుడు అవార్డు అందుకున్న టి. రమేష్





కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 11 (క్రైమ్ మిర్రర్) : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో ఉత్తమ పాత్రికేయుడు అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు, తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కాల్వ సుజాత ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లాలో వార్త, ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినందించారు.

# ఎన్నికల కమిషన్ కి భాద్యతలు గుర్తు చేస్తే దేశ ద్రోహులు అవుతామా..?

- దేశంలోని పలు రాష్ట్రాలలో ఎన్నికల సంఘం (ఈసీ) తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడింది
- లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసే “ ఓట్ చోరీ “ పోరాటంలో యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (క్రైమ్ మిర్రర్) :** ఎన్నికల కమిషన్ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ చోరీ “ ప్రజా ఉద్యమంకి మద్దతుగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాక్ష్యాధారాలతో సహా ప్రతిపక్ష నేత చెప్పిన భారత ఎన్నికల సంఘం మాత్రం రాహుల్ గాంధీపై ఒక రాజకీయ పార్టీల అనుమానాల్ని వ్యక్తం చేస్తుంది అని అన్నారు. సుమోటోగా తీసుకోవాల్సిందిపోయి, లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు ఆధారాలు సమర్పించమంటుంది అని, ఇక్కడే ఈసీ నిబద్ధతపై దేశ ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయి అన్నారు. రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఓట్ల దొంగతనానికి ఆధారాలు ఇచ్చారు. అంకెలతో సహా సాక్ష్యాధారాలను జాతిముందుంచారు అని అన్నారు. ఆధారాలు ఇవ్వడానికి వేరే మార్గం ఏమిటి? దేశం మొత్తం ఓటర్ల జాబితాను స్కాన్ చేస్తూ, ఎన్నికల కమిషన్ కు ఆధారాలు ఇస్తూ ఉంటే, ఎన్నికల కమిషన్ పని ఏమిటి? ఎన్నికల కమిషన్ తన బాధ్యతను నిర్వర్తించాలి అని అన్నారు. ఓ వైపు ప్రజల్లో, ప్రధాన రాజకీయ పక్షాలలో ఎన్నికల ప్రక్రియపై, అది నిర్వహించే సంస్థపై అనేక అనుమానాలు ఉన్నపుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీదే అని అన్నారు. ప్రజా సామ్య వ్యవస్థలో ఓటు అనేది చాల ముఖ్యమైనది అలాంటి ఓటుని కూడా ఈ బీజేపీ పాలనలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి కూడా లేదు అని కళ్ళకి కట్టినట్టుగా రాహుల్ గాంధీ ప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. రాజ్యాంగం గొప్ప పత్రం అయినప్పటికీ, దాని విజయం దానిని అమలు చేసే వారి ఉద్దేశాలు, చర్యలపై ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ విశ్వసించారు. వారు దానిని దుర్వినియోగం చేసినా లేదా నిర్లక్ష్యం చేసినా, రాజ్యాంగం బలహీనపడవచ్చు.1949లో రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో, “ రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు




చేసేవారు చెడ్డవారైతే, అది చెడ్డదే అవుతుంది, రాజ్యాంగం ఎంత చెడ్డదైనా, దానిని అమలు చేసేవారు మంచివారైతే, అది మంచిదే అవుతుంది “ అని ఆయన నొక్కి చెప్పారు అని అన్నారు. ఈ దేశంలో నియంతృతంగా పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ఎండగడుతున్నాడు అని, భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేస్తుంటే, వ్యవస్థల్ని భ్రష్టు పట్టిస్తుంటే చూసి తట్టుకోలేక ప్రధాన ప్రతి పక్ష నాయకుడిగా ప్రశ్నిస్తున్నాడు, మిమ్మలిని ప్రశ్నిచడమే తప్పా? ఇది ఏవిధంగా న్యాయం, ఇది ఏవిధంగా ధర్మం? వందకి వంద శాతం మా ఆరోపణలో నిజం ఉంది అని అన్నారు. దేశంలోని పలు రాష్టాలలో ఎన్నికల సంఘం ఈసీ తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భారత దేశ పార్లమెంట్ లో ప్రధాన ప్రతి పక్ష నేతగా రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న అరాచకాలమీద దేశ వ్యాప్తంగా కూడా పోరాటానికి పిలుపుని ఇచ్చారు. దీనికి మద్దతుగా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటంలో మాతో చేరండి అని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు, ఉచిత కంటి పరీక్షల శిబిరం







**కూకట్ పల్లి, ఆగష్టు 11 (క్రైమ్ మిర్రర్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో ఐత రమేష్ ఆధ్వర్యంలో ఆనందబాగ్, మల్కాజిగిరి స్థానిక మాతృశ్రీ విద్యాలయ విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ప్రేరణాత్మక శిక్షణా తరగతిని, ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ లయన్ శృతి రెడ్డి మోటివేషనల్ ట్రైనర్ విద్యార్థులకు లక్ష్యసాధన, సమయపాలన, స్వీయనమ్మకం, సానుకూల దృక్పథం వంటి అంశాలపై విలువైన విషయాలను వివరించారు. లయన్ సుమన్ వేల్పుల, లయన్ కోలపల్లి,లయన్ ఐత రమేష్, లయన్ శ్రీధర్ చందన్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని క్లబ్ అధ్యక్షుడు లయన్ చంద్రమోహన్ నరేసేపల్లి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సందీప్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పారడై వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ తరగతిని ఎంతో ప్రేరణగా తీసుకున్నారని చెప్పారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి

- వికలాంగులు మనోధైర్యంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం అభినందనీయం
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (క్రైమ్ మిర్రర్) :** పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు. ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్, ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే టి37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం, టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని, తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇప్పటికే కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత

- నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన యువకులను అభినందించిన మద్దిరాల ఎస్ఐ వీరన్న

**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** నేరస్తులను పట్టుకోవడంలో సహాయపడిన మద్దిరాల మరియు పోలుమల్ల గ్రామాలకు చెందిన యువకులను అభినందించిన మద్దిరాల ఎస్సై వీరన్న. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన ముత్యం ప్రేమలీల పుస్తెలతాడు చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలు చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు దొంగలు బైక్ పైన వెళ్తుండగా వెంబడించి గ్రామస్తులు బైకు రోడ్డు మీద పడేసి పొలాల్లో పారిపోతుండగా సూర్యాపేట జిల్లా మద్దిరాల మరియు పోలుమల్లు గ్రామాల చెందిన యువకులు దొంగలను వెంబడించి పట్టుకొని తొర్రూరు పోలీసులకు అప్పగించినారు.





# బీజేపీదే రాజ్యాధికారం



**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్:** రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ కమిటీని సోమవారం ప్రకటించారు. తుర్కయంజాల్ పురపాలిక ఉపాధ్యక్షులుగా ఎ.నాగరాజు, జి.సురేష్ సాగర్, కంచనాని దాసు, గుండా కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.సురేష్ గౌడ్, క.రవీందర్ రెడ్డి, కార్యదర్శులుగా క.సువర్ణ, ఝాన్సీ, క.శివారెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, ట్రెజరర్‌గా నరేందర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కమలం పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా కష్టపడి పనిచేస్తామన్నారు. పురపాలిక పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. క్షేత్రస్థాయి పోరాటాలతో ప్రజలతో మమేకమవుతున్నామన్నారు. దేశంలో ప్రధాని మోదీ నాయకత్వాన్ని అందరూ హర్షిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, సోముల కార్తీక్ గౌడ్, కొంద్రు పురుషోత్తం, కందాల బలదేవ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్ కుమార్, ధార వెంకటేశ్, బండారి రణధీర్ రెడ్డి, పలుస శ్రవణ్ గౌడ్, నక్క రవీందర్, మాదుగుల బాలకృష్ణ, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడిని ఈడ్చుకెళ్లిన పోలీస్ కానిస్టేబుల్

**జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీసుల అత్యుత్సాహం....!**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తన ఇంటికి సంబంధించిన సమస్య పరిష్కారం కోసం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రజావానికి వచ్చిన మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడు రాజ గంగారాం. కలెక్టర్ వస్తున్నాడని దివ్యాంగుడిని ఈడ్చుకెళ్ళిన పోలీసులు, చూసి చూడనట్లు వెళ్లిపోయిన కలెక్టర్ సత్య ప్రసాద్.. మరీ ఇంత దారుణమా.. ఆఖరికి మానవత్వం కూడా మరిచిన పోలీసులు. తన సమస్య చెప్పుకోవడానికి ప్రజావాణికి వచ్చిన దివ్యాంగుడ్ని.. బయటకు ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్ తన ఇంటి సమస్యను పరిష్కరించమని కోరుతూ.. గత కొన్నేండ్లుగా పోరాడుతున్న రాజ గంగారాం ప్రజావాణిలో తన సమస్య చెప్పుకుందామని వస్తే.. కలెక్టర్ వస్తున్నారంటూ అతడ్ని ఈడ్చుకెళ్లిన వైనం దివ్యాంగుడి సమస్య ఏంటో తెలుసుకోకుండా.. తనకేమీ పట్టనట్టుగా వెళ్లిన కలెక్టర్...



# డిపివో "చీకోటి మదన్ మోహన్ పై" చర్యలు తీసుకోండి




మోహన్ పై" చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా వాణి లో జిల్లా కలెక్టర్ కు బుగ్గారం వాసులు పిర్యాదు చేశారు. గత ఎనిమిది నెల నుండి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న లు ఆరోపించారు. లోకాయుక్తతో పాటు జిల్లా కలెక్టర్ %d% జిల్లా మెజిస్ట్రేట్ ల ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆర్డర్లను కూడా తుంగలో తోక్కారని వారు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేయబడిన అనేక ఉత్తర్వులను, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను, అప్పీల్లను ఇతర పిర్యాదులను సైతం చేత బుట్ట దాఖలు చేసి పట్టించుకోవడం లేదన్నారు. బుగ్గారం జి.పి.లో భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ దోషులతో కుమ్మక్కై వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ దోషుల ద్వారా అవినీతికి పాల్పడి తన విధులను, అత్యంత విలువైన బాధ్యతలను విస్మరిస్తున్నారని పలు అనుమానాలను వ్యక్తం చేశారు. అవినీతి - అక్రమాలతో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిపివో చీకోటి మదన్ మోహన్ పై 25 సందర్భాలను తెలియ పరుస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు.

# శ్రీమారుతి నగర్ కాలనీ అధ్యక్షులుగా ఎగిరిశెట్టి సైదులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ శ్రీ మారుతి నగర్ కాలనీ అధ్యక్షులుగా ఎగిరిశెట్టి సైదులు ని ఏకగ్రీవంగా ఎన్నుకొని హడక్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ పూర్తి బాధ్యతలను ఇస్తూ నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు శ్రీనివాసులు, బాపనయ్య, ప్రవీణ్, వెంకట్రాంరెడ్డి, సంతోష్,మహేష్, సాయి, యాదగిరి, మురళి, పవన్, ప్రసాద్, చుక్కయ్య, నరసింహ, ఈశ్వర్, శివానందం, కిషన్, సతీష్, విక్రమ్, బంటి, రాజేష్, రాందాస్, రతన్, వెంకటేష్, కార్తీక్, శివ, రవి, సత్యనారాయణ, రాజేష్, శ్రీనివాస చారి, శ్రీనివాస్ యాదవ్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలా నగర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలనీ ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ కాలనీలో నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో అర్కల కామేష్ రెడ్డి, మదారి రమేష్, అనిల్ కుమార్ యాదవ్, దీప్లాల్ చౌహాన్, కాలనీవాసులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత : చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**ఉకోండిలో హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలమేరకు మండలములోని ఉకోండి గ్రామములో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణం కు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్, వైద్య అధికారులు,గ్రామస్తులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగయిన వైద్యం అందించడానికి సులభతరం.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి ఉంచే లక్ష్యంతో గ్రామాల్లో హెల్త్ సెంటర్లను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు..మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎంపీడీవో విజయభాస్కర్ , ఏఈ సతీష్ రెడ్డి, డాక్టర్ నర్మద, సెక్రటరీ గీత, నడింపల్లి యాదగిరి పాల్వాయి చెన్నారెడ్డి,మేడి యాదగిరి, వట్టికోటి శేఖర్, బూడిద లింగయ్య కుంభం చెన్నారెడ్డి పోగుల ప్రకాష్, ఆరేళ్ల సైదులు, మాదగోని దేవలోకం గ్రామస్థులు పాల్గొన్నారు.







## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి - ప్రత్యేక అధికారి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రామాలలో సీజనల్ వ్యాధులు గురించి ఎంపీడీవో, సిహెచ్ ఓ, పంచాయతీ కార్యదర్శులతో మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ లో మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాదుల నివారణ గురించి చేపట్టాలవలసిన పారిశుద్ధ్య పనులు మరియు ప్రజలకు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాదులకు అవగాహన కార్యక్రమము నిర్వహిస్తు అన్నీ శాఖల వారు ప్రతి గ్రామములో రేపటి నుండి సర్వే చేపట్టాలని తగు జాగ్రత్తలు తెలియజేయాలని మరియు ఈ వారం రోజులు ఇట్లాంటి అవగాహన కార్యక్రమములు చేపడుతూ ప్రజలందరిని అప్రమత్తం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు. ఈ సమావేశములో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మీ, ఎంపీఓ సత్యనారాయణ, సిహెచ్ ఓ,ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు మనోహర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగు దినోత్సవం.. 6,585 మందికి ఆల్బెండజోల్ మాత్రలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 12 :** జాతీయ నులిపురుగు దినోత్సవం సందర్భంగా రామగిరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీలలో 1-19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. లక్ష్యంగా పెట్టుకున్న 7,317 మందిలో 6,585 మందికి మాత్రలు అందించారు. మిగిలిన వారికి ఆగస్టు 18న 'మాప్ అప్ డే'లో మాత్రలు ఇస్తారు. కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ బేగంపేట్‌లో వైద్యాధికారి డా. ఐ. ప్రదీప్ కుమార్ ప్రారంభించగా, హెడ్‌మాస్టర్ ఎం. రామకిషన్ రావు, ఆర్ బి ఎస్ కె వైద్యులు డా. కుమార్, డా. స్వాతి, సి హెచ్ ఓ భారత్, ఏ ఎం ఎం లు మణెమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.



# రాత్రి అయితే చాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా పాఠశాల

- మద్యం సీసాలు, గుట్కా ప్యాకెట్లు దర్శనం
- ఇష్టారాజ్యంగా పోకిరీల ఆగడాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,(మాడుగులపల్లి):** పాఠశాలలు దేవాలయాలతో సమానమని అంటారు.. అలాంటి దేవాలయం లాంటి ప్రభుత్వ పాఠశాల రాత్రి అయితే చాలు తాగుబోతులు అడ్డాగా మార్చుకుంటున్నారు.. కొందరు మందుబాబుల నిర్వాకంతో సరస్వతి నిలయం కాస్తా పోకిరీల నిలయంగా మారింది. తాగిన మైకంలో కొన్ని సందర్భాల్లో కిటికీలను, తలుపులను ధ్వంసం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ పట్టించుకోకపోవటం వల్ల మందు బాబులదే ఇష్టారాజ్యంగా మారుతుంది.. ఇకా పూర్తి వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాత్రి అయితే చాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. సరస్వతి నియంగా భావించాల్సిన పాఠశాలలో మందుబాబులు వీరంగా చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. మూడు రోజులు పాఠశాలలకు సెలవులు అనంతరం సోమవారం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్కడికి పరిస్థితులను చూసి అవాక్కయ్యారు. మద్యం సీసాలు, గుట్కా ప్యాకెట్లు. తరగతి గదుల ముందు పడేశారు, ఖాళీగా ఉన్న తరగతి గదులలో మూత్ర విసర్జన చేస్తున్నారు, సెలవులు వచ్చిన ప్రతిసారి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నామని , ఉపాధ్యాయులు విద్యార్థులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాత్రి సమయంలో పోలీస్ వాళ్ళు పెట్రోలింగ్ చేయాలని గ్రామస్తులు విద్యార్థులు కోరుకుంటున్నారు...

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం
- సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి
- రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి వేలం ఫ్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్)** గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి ఇఇ నరేందర్ రెడ్డి జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు.అనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుద్దీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చుడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు తొమ్మిది ఫ్లోర్లు ఒక్కో ఫ్లోర్‌కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు బిల్డర్లు డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు.

ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరఫున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు.దఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం సబబు కాదు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు6 అందజేసిన ఎమ్మెల్సీ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో బండి సంజయ్ కిషన్ రెడ్డిలు బీసీలకు ఎస్సీలకు ,ఎస్టీలకు బీజేపీ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ లను పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం తీవ్రంగా మండిపడ్డారు...ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్ర ద్రోహం చేస్తున్నట్లే అన్నారు. సీఎం సహాయనిది చెక్కులు బాధితులకు అందజేశారు..అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,తీర్పాటి వెంకటేశ్వర్లు, గురుజ రామచంద్రం,బండారు శంకర్,బీమనపల్లి రమేష్,లాలూ దయాకర్ పాల్గొన్నారు.

# దొడ్డు బియ్యం వేలం

ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఉచితంగా సన్న బియ్యం పంపి ణీ చేస్తోంది. మార్చి నెలలో దొడ్డు బియ్యం సరఫరా చేయగా, లబ్ధిదారులకు పంపిణీచేయగా రేషన్ దుకాణాల్లో కొంతమేర నిల్వలు ఉన్నాయి. దీంతో ఏప్రిల్‌లో ఆ మేరకు సన్న బియ్యాన్ని రేషన్ షాపులకు ప్రభుత్వం సరఫరా చేసింది. అయితే అప్పటికే కోటా మేరకు దొడ్డు బియ్యం నిల్వలు జిల్లాకు చేరాయి. వర్షాకాలంతో పాటు ప్రకృతి విపత్తులు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూడు నెలలకు సంబంధించిన రేషన్ (ఆహారభద్రతా కార్డులు) బియ్యాన్ని ప్రభుత్వం ముందుగానే పంపిణీ చేసింది. జిల్లాలో మొత్తం 17మండలా లు, 427 పంచాయతీలు, ఆరు మునిసిపాలిటీ ల్లో 2,18,903 రేషన్‌కార్డులు ఉన్నాయి. లబ్ధిదారులకు మూడు నెలల కోటా 13,517.796 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశారు. అయితే జిల్లాలో అప్పటికే రేషన్‌దుకాణాలకు కోటా ప్రకారం దొడ్డుబియ్యం గోదాములకు చేరింది.ఆ తరువాత ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో దొడ్డు బియ్యం అలాగే మిగిలిపోయింది. గోదాములతోపాటు రేషన్ డీలర్ల వద్ద ఉన్న దొడ్డు బియ్యాన్ని వేలం వేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ, పౌరసరఫరాల శాఖాధికారులు బియ్యం నిల్వలను పరిశీలిస్తున్నారు. జిల్లాలో ఎంత మేరకు నిల్వలు ఉన్నాయి? గోదాములు, రేషన్‌దుకాణాల్లో ఎన్ని టన్నుల బియ్యం నిల్వ ఉందనే సమాచారాన్ని సేకరిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12వేల మెట్రిక్ టన్నుల వరకు దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్టు లెక్క తేల్చారు. వీటిలో 6వేల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లయ్ గోదాముల్లో నిల్వ ఉండగా, మరో 6వేల మెట్రిక్‌టన్నులు రేషన్‌డీలర్ల వద్ద ఉన్నాయి. వీటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో వేలం వేయనున్నారు. వేలం వేసే ముందు అనుకున్నంత మేరకు బియ్యం నిల్వలు ఉన్నాయా? లేదా అని క్షేత్రస్థాయి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. సాధారణంగా రైస్ మిల్లుల నుంచి తొలుత స్టేజ్-1 గోదాములకు, ఆ తర్వాత స్టేజ్-2 గోదాములకు, అక్కడి నుంచి రేషన్‌దుకాణాలకు బియ్యం సరఫరా అవుతుంది. గోదాముల్లో ఎంత మేరకు నిల్వలు ఉన్నాయనేది కాగితాల్లో నమో దు చేసినా వాస్తవంగా దుకాణాల్లో ఉన్నాయా? లేదా? అనేది అధికారులు పరిశీలిస్తున్నారు. వే లం వేయాలంటే నిల్వలే ముఖ్యం. దీంతో ఏ మేరకు దొడ్డు బియ్యం అందుబాటులో ఉందో రెవెన్యూ, సివిల్‌సప్లయ్ అధికారులు తనిఖీలు నిర్వహించి పరిశీలిస్తున్నారు. గోదాములను తనిఖీలు చేసి స్టేజ్-1, స్టేజ్-2 నిల్వలపై ఆరా తీస్తున్నారు. ఎఫ్‌సీఐ నుంచి స్టేజ్-1 గోదాముకు వచ్చి న నిల్వలు, దుకాణాలకు సరఫరా చేయగా స్టేజ్-2 గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యం వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వం ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా, అప్పటికే గోదాములు, దుకాణాలకు ఆ నెల కోటా దొడ్డు బియ్యం సరఫరా అయింది. మూడు నెలల కోటాను ముందుగానే జూన్‌లో పంపిణీ చేయ గా, సెప్టెంబరు వరకు రేషన్‌దుకాణాలు మూసే ఉన్నాయి. ఈ నేపథ్యంలో దొడ్డు బియ్యం నిల్వలపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దొడ్డు బియ్యం నిల్వలపై విజిలెన్స్ అధికారులు సైతం దృష్టి సారించారు. దుకాణాల్లో దొడ్డు బియ్యాన్ని ప్రత్యేకంగా నిల్వ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.




## నులిపురుగుల నివారణ దినోత్సవం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు మొత్తం 24 అంగన్వాడి సెంటర్లలో మరియు 20 ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేట్ కాలేజ్ ఒకటిలో ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఉపాధ్యాయుల సమన్వయంతో ఆల్బెండజోల్ మాత్రలను 5225 మంది బాల బాలికలకు దాదాపు 93 శాతం మాత్రలు మ్రింగించడం జరిగినది ఆగస్టు 18న మాప్ అప్ డే కార్యక్రమం ఉన్నది కావున ఆ రోజు మిగతా పిల్లలందరికీ మింగిచడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.సత్య నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు, పర్యవేక్షణ అధికారి వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సరళ, ఎంఈఓ సైదా నాయక్, హెచ్ఎం మాధవి, ప్రాథమిక పాఠశాల హెచ్.ఏం సత్తయ్య ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అమనగల్లు క్రైమ్ మిర్రర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకుముఖ్య అతిథి గా జాతీయబిసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారిఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందె హరి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్త అన్న హామీలు ఏమైనవని మా ప్రజలు గొంతెమ్మ కోరికలు ఏమి కొరటం లేదు మీరే ఇస్తాఅన్న హామిలువెంటనే అమలు చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన 6 గ్యారెంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలని ఆమనగల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి,నిరసన సభ నిర్వహించడం జరిగింది.అదే విధంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.కార్యక్రమం లో పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు పాఠశాల హాజరయ్యేలా ఉపాధ్యాయులు చూడాలి

చిట్యాల మండలంలోని వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల వట్టిమర్తి లను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ యొక్క ఎఫ్ఆర్ ఎస్ హాజరు నమోదు గురించి పరిశీలించి, హాజరు నమోదులో సమస్యల ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తప్పకుండా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ( ఐ ఎఫ్ పి) వినియోగించి భోదనాభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని మరియు తప్పనిసరిగా టీచర్స్ డైరీ రాయాలని తెలియడం తెలియజేయడం జరిగింది. ఆరో తరగతిలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని, అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. తదుపరి ప్రాథమిక పాఠశాల వట్టిమర్తిని సందర్శించి ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, టీచర్స్ డైరీ మరియు విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించడం జరిగింది. మూడవ తరగతి విద్యార్థులను తెలుగు, ఆంగ్లము, గణితము నందు పరిశీలించి విద్యార్థులను మెచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా మిగతా క్లాసులలో కూడా విద్యార్థుల అభ్యాసనాభివృద్ధి, ప్రగతిని పెంచే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు అయ్యేవిధంగా అందరూ ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలియజేయడం జరిగింది.

## నులి పురుగులను నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి : గ్రామ కార్యదర్శి అనిత

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** నులి పురుగుల వలన పిల్లలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడతారని వైద్య సిబ్బంది తగిన చర్యలు తీసుకొని నులి పురుగుల నుండి పిల్లల్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుండాల మండలంలోని వంగాల గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు1 నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ సోమవారం ఆల్బెం డజోల్ మాత్రలను పంపిణీ కార్యక్రమాన్ని వంగాల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత, కడుపునొప్పి, ఆకలి లేక పోవడం, బలహీనత, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

